
Certified Mutual Fund Distributor & Financial Consultant



RAMESH MAGULURI

Cell: +91 90193 19694

**Services:**

- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation



# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

నవంబర్ : 07 గురువారం సంపుటి : 28 సంచిక : 264


# ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగు జాడల్లో నడుస్తాం



## - శాసనసభ్యులు కందుల

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 06): రైతుల ఉన్నతే ప్రభుత్వ ఎజెండా అని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి తెలిపారు.నియోజక వర్గం లోని పలు ఆర్ డి ఎస్ ఎస్ పనులను బుధ వారం ప్రారంభించారు. మార్కాపురం మండలం లోని పెద్ద యాచవరం, తర్లుపాడు మండలంలోని కలుజు వ్వలపాడు, కొనకనమిట్ల మండలంలోని చౌటపల్లి, పొదిలి మండలంలోని కంబాలపాడు గ్రామాల్లో ఆర్ డి ఎస్ ఎస్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా గ్రామాల్లో నూతనంగా కరెంట్ స్తంభాలను వేసి గ్రామాల్లో కొత్త లైన్లను వేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సచివాలయాల్లో, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గ్రామాల్లో, రైతుల కళ్ళల్లో ఆనందం నింపేందుకు ఈ ఆర్ డి ఎస్ ఎస్ పథకం ద్వారా నూతన కరెంటు లైన్లను ఏర్పాటు చేస్తామని,తద్వారా రైతుల పొలాలకు గ్రామాల్లో ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని భావించి మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని గ్రామాల్లో ఈ పథకం ద్వారా నూతన కరెంట్ లైన్లను ఏర్పాటు చేయాలని సూచించారని చెప్పారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు నిరంతరం కష్టపడి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు డి ఈ నాగేశ్వరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, మట్టం వెంకటేశ్వర్లు ఆయా మండలాల తెలుగుదేశం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల వినతులను సత్వరమే పరిష్కరించాలి



## - ఎమ్మెల్యే దామచర్ల

అగ్ని న్యూస్,ఒంగోలు (నవంబర్ 06): ప్రజా సమస్యల వినతులను సత్వరమే పరిష్కరించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నియోజకవర్గం లోని కొత్తపట్నం గ్రామం లోని నల్లూరి గార్డెన్స్ నందు కొత్తపట్నం మండలం లోని రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశం కు రెవిన్యూ సిబ్బంది,

2లో

# నేడు జిల్లాలో పర్యటించనున్న ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్



అగ్ని న్యూస్, ఒంగోలు (నవంబర్ 06) : ఎపి ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి నేడు,రేపు ప్రకాశం జిల్లాలో పర్యటిస్తారు అని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ మేరకు కమీషన్ కార్యాలయం నుంచి సమాచారం అందిందని ఆయన అన్నారు. చైర్మన్ ప్రధానంగా మధ్యాహ్న భోజనం పథకం పరిశీలిస్తారని సమాచారం. ఎంఈవోలు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా డీఈవో ఆదేశాలిచ్చారు. ఎవరి పరిధిలోని పాఠశాలలను వారు పర్యవేక్షించాలని అధికారులు సూచించారు.

## జ్యువెలరీ షాపు ప్రారంభోత్సవం లో

# మాజీ ఎమ్మెల్యేలు



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 06) : మున్సిపల్ కౌన్సిలర్ బుశ్శెట్టి నాగేశ్వరరావు పట్టణంలోని దేవాలయం సమీపంలో నూతనంగా దినేష్ జ్యువెలరీ షాపును బుధవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి, ఆయన తనయుడు తాజా మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జి కేపీ నాగార్జున రెడ్డి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసిపి ఇన్చార్జి అన్నా రాంబాబు, మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీ కృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యువెలరీ షాపు, వినియోగదారుల మనస్సును చూరగొనాలని ఆకాంక్షించారు.

## ప్రజా సమస్యల వినతులను సత్వరమే పరిష్కరించాలి


**మొదటి పేజి తరువాయి**

కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సు కు పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు దృష్టికి తీసుకురాగా వాటిని సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే జనార్దన్, సంబంధిత అధికారులకుఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, యం ఆర్ ఓ, యం డి ఓ కార్యాలయం సిబ్బంది, పలువురు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువులో పడి మహిళ అనుమానాస్పద మృతి



అగ్ని న్యూస్,పొదిలి (నవంబర్ 06) :పొదిలి చిన్న చెరువులో వివాహిత అనుమానాస్పద మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. చెరువులో మహిళ మునిగి పోతు కేకలు వేయడంతో ఓ ఆటో డ్రైవర్ గమనించాడు. వెంటనే ఆటో డ్రైవర్ పోలీసులకు సమాచారం అందించారు.హుటాహుటిన సంఘటన స్థలానికి చేరకుని పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మృతి చెందిన మహిళ పొదిలి మండలం బాప్టిస్ట్ పాలేనికి చెందిన వివాహితగా గుర్తించారు.






## కబ్జాదారుల కు నగర పంచాయతీ నోటీసులు

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 06): ఏపీ హైకోర్టు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కుంట కబ్జాదారుకు ఏపీ హైకోర్టు ఆదేశం మేరకు గిద్దలూరు నగర పంచాయతీ కమీషనర్ నోటీస్ లు అందచేశారు. ఆక్రమణల తొలగింపు క్రమంలో తొలి అడుగు పడినట్లు జనం భావిస్తున్నారు. కాశి నాయన కుంట కబ్జాదారులకు కూడా నోటీసులు ఇచ్చి కుంట కబ్జాలను తొలగిస్తారని ఎంతో ఆశతో జనం ఎదురు చూస్తున్నారు.అలాగే కుంట కబ్జాలు చేసిన సర్వే నం.466/ఏ 466/2ఏ, 471/2, 473/2బి లోని కబ్జాదారులకు కూడా ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు నోటీస్ లు ఇచ్చి కుంట కబ్జాలను తొలగించి కుంటను కాపాడవలసిందిగా గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ ను గిద్దలూరు ప్రముఖులు వేడుకుంటున్నారు. వెంటనే గిద్దలూరు కాశి నాయన కుంట హద్దుల ప్రకారం కుంట కబ్జాలని తొలగించి కుంటను కాపాడాలని జనం కోరుకుంటున్నారు.

## విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చేయడమే ఆర్ డి ఎస్ ఎస్ స్కీం లక్ష్యం

**- పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కందుల**




అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 06): విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చేయడమే ఆర్ డి ఎస్ ఎస్ స్కీం లక్ష్యం అని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి తెలిపారు. మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రూరల్ డెవలప్ మెంట్ సెక్టార్ స్కీమ్ విద్యుత్ లైన్ల ఏర్పాటు కు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆర్ డి ఎస్ ఎస్ స్కీమ్ ద్వారా రైతులకు మేలు జరుగుతుందని వ్యవసాయ రంగానికి,వినియోగ దారునికి వేరు చేస్తూ ఇద్దరికీ అంతరాయం కలగకుండా త్రి ఫేస్ లైన్ అనేది లాగడం జరుగుతుందని, సపరేట్ ఫీడర్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చెయ్యటమే ఆర్ డి ఎస్ ఎస్ స్కీమ్ ఉద్దేశం అని మండలం లో అన్ని గ్రామాలలో త్వరలో ఆర్ డి ఎస్ ఎస్ స్కీమ్ ద్వారా సపరేట్ ఫిడర్ ఏర్పాటు చేసి విద్యుత్ రంగం లో పెను మార్పులు తీసుకొచ్చి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు. అనంతరం విద్యుత్ డి ఈ పి వి నాగేశ్వరావు మాట్లాడుతూ ఆర్ డి ఎస్ ఎస్ స్కీమ్ 2024-25 నాటికి మొత్తం సాంకేతిక, వాణిజ్య నష్టాలను పాన్-ఇండియా స్థాయిలకు 12-15 శాతం సరాసరి సరఫరా ఖర్చు సగటు రాబడి గ్రహించిన అంతరాన్ని సున్నాకి తగ్గించడం ఈ పథకం లక్ష్యం అని తెలిపారు. పథకం రెండు ప్రధాన భాగాలను కలిగి ఉంటుందన్నారు. పార్ట్ ఏ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటరింగ్, సిస్టమ్ మీటరింగ్, డిస్ట్రిబ్యూషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యొక్క అప్‌గ్రేడేషన్ అలాగే పార్ట్ బి కోసం ఆర్థిక మద్దతు - శిక్షణ, సామర్థ్య పెంపు, ఇతర ఎనేబుల్ సపోర్టింగ్ యాక్టివిటీస్ డిస్కమ్‌లకు డిస్ట్రిబ్యూషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అప్‌గ్రేడేషన్ కోసం ప్రీపెయిడ్ స్మార్ట్ కన్స్యూమర్ మీటరింగ్, సిస్టమ్ మీటరింగ్ కోసం ప్రీ-క్వాలిఫైయింగ్ ప్రమాణాలకు అనుగుణంగా సంస్కరణల్లో ప్రాథమిక కనీస బెంచ్‌మార్క్‌ను సాధించడం కోసం ఆర్థిక సహాయం అందించ బడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఏ డి సియా నాయక్, ఏ ఈ హనువానాయక్, కన్స్ట్రక్షన్ ఏ డి సత్యనారాయణ, ఏ ఈ మురళి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కాకర్ల శ్రీను, కలుజువ్వల పాడు పంచాయతీ టీడీపీ నాయకులు రావి కపిల్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఏసుదాసు, మేకల అచ్చిరెడ్డి, మేకల నాగార్జున, టి రామకృష్ణ రెడ్డి, కూనపులి మహేష్, టి శ్రీను,ఈర్ల గురవయ్య, నారాయణ, షేక్ రజాక్, మరియదాసు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## ఈ నెల 10 న సాయి మందిరంలో అన్నదాన భవన నిర్మాణానికి శంకుస్థాపన




అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 06): పట్టణం లోని నెహ్రూ బజార్ లోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం నందు ఆదివారం ఉదయం 7-08 ని. నుండి 8-40 ని. వరకు అన్నదాన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.ఈ కార్యక్రవాన్ని జయప్రదం చేయాలని మందిరం కమిటి ప్రతినిధులు కోరారు. నిర్మాణము కొరకు విరాళములు, వాగ్ధానం చేసిన దాతలు కుటుంబ సమేతముగా విచ్చేసి కార్యక్రమము లో పాల్గొని ఉదయము అల్పాహారం, మధ్యహ్నం భోజనాలు, దాతలకు మందిరం తరపున చేసే సన్మాన కార్యక్రమంలో పాల్గొనాలని కమిటీ వారు కోరారు.

## రాయవరం, చింతకుంట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 06): మండలం లోని రాయవరం, చింతకుంట గ్రామాలలో హెచ్.ఓ రమేష్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మిరప పంటను పరిశీలించి, రైతులకు మిరప పంటలో చేపట్టవలిసిన సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. తదుపరి రాయవరం, చింతకుంట గ్రామాల యందు గ్రామసభ ఏర్పాటు చేసి ప్రస్తుతం రబీ సీజన్ లో సాగు చేసిన మిరప పంటకు కూడా ప్రధానమంత్రి ఫసల్ బీమా ఎకరాకు 525 రూపాయలు చెల్లించి, రైతులు పంటల బీమాలో చేరవచ్చునని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాయవరం, చింతకుంట రైతు సేవా కేంద్రం సిబ్బంది చింత వెంకటేశ్వర్లు, దుగ్గెంపూడి వెంకటేశ్వర్లు, రాయవరం, చింతకుంట గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 06): పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని గిద్దలూరు వండల వ్యవసాయఅధికారి విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం ముండ్లపాడు 1, ముండ్లపాడు 2 రైతు సేవా కేంద్రాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని ఆయన రైతులతో మాట్లాడారు. పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే విధంగా దృష్టి సారించాలని అన్నారు. పొగాకు పంటలు ఎక్కువగా సాగు చేయడం వలన ఆహార పంటల ఉత్పత్తి తగ్గిపోవడం, పొగాకు వలన పర్యావరణం అంతా కలుషితం అవ్వడం, తద్వారా కాన్సర్, శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకే రైతులు పొగాకు కి ప్రత్యామ్నాయం గా అపరాలు,కూరగాయలు, పండ్ల తోటలు వేసుకోవాలని రైతులకి తెలిపారు. ప్రతి రైతు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని, తద్వారా ఎరువుల మీద పెట్టే అధిక ఖర్చు తగ్గించు కోవచ్చని తెలిపారు. అదేవిధంగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనేటప్పుడు తప్పకుండా బిల్లులు తీసుకోవాలని, తద్వారా ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు సంబంధిత డీలర్ మీద చర్యలు తీసుకోవచ్చని రైతులకు సూచించారు.ఉద్యాన శాఖ అధికారి విష్ణుప్రియ మాట్లాడుతూ కూరగాయలు, పండ్ల తోటల పెంపక రైతులకు ప్రభుత్వం నుంచి ఎక్కువ మొత్తంలో ప్రోత్సాహం లభిస్తుందని కావున రైతులు ఎక్కువగా వీటి మీద దృష్టి సారించాలని కోరారు. బిందు, తుంపర సేద్యం నీటి ఎద్దడి ఉన్నప్పుడు బాగా ఉపయోగ పడుతుందని, బిందు సేద్యం పరికరాలకు ప్రస్తుతం ప్రభుత్వం నుండి 90 శాతం రాయితీ కూడా పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేషగిరి, విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి, గ్రామ రెవిన్యూ అధికారి వెంకట రామయ్య, గ్రామ ఉద్యాన వ్యవసాయ సహాయకులు కిరణ్మయి, రవి చంద్రుడు,వెటర్నరీ సహాయకులు సౌజన్య, రైతులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతంలో కరెంటు సమస్య లేకుండా చూడడమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం




అగ్ని న్యూస్,పొదిలి (నవంబర్ 06): గ్రామాల్లో విద్యుత్ కొరత లేకుండా చూడడమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలం లోని కంభాలపాడు ఎస్సి కాలనీ లో బుధవారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నూతన విద్యుత్ లైన్ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజల, పేద రైతుల కోసం ఆర్ డి ఎస్ ఎస్ పనులు ప్రారంభించినట్లు, భవిష్యత్తులో నియోజక వర్గంలోని 4 మండలాల్లో లో వోల్టేజ్ లేకుండా... త్రీ ఫేస్ కరెంట్ ఇస్తూ... కరెంటు సమస్యలు లేకుండా చేయడమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం అన్నారు. 40 సంవత్సరాల అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో అధికారం చేపట్టిన నాలుగు నెలల్లోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారు అన్నారు. ముఖ్యమంత్రికి ,ఉప ముఖ్యమంత్రికి, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాలగిరి శ్రీనివాసులు, ఎన్డీఏ కూటమి నాయకులు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కల్లూరి రవికుమార్ రెడ్డి, ఆవులూరి నాయుడు, పొదిలి మాజీ సర్పంచి శ్రీ కాటూరి నారాయణ ప్రతాప్, డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాస రావు, తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, నరేష్, ముల్లా గౌస్ భాషా, మద్దుల శ్రీనివాసులు, కల్లూరి భాస్కర్ రెడ్డి, జవ్వాజి శైలు,సలగల రామయ్య, నేలటూరి డిబ్బారెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు,జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ట్రాఫిక్ వలయంలో ఆ ప్రాంతం!!



### - కమర్షియల్ నిర్మాణాలా?
### - రెసిడెన్షియల్ నిర్మాణాలా?

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 06): పట్టణంలోని పెద్ద పోస్ట్ ఆఫీస్ బజార్ లో పార్కింగ్ స్థలాలు లేక రోడ్లపై ఇష్టారాజ్యంగా వాహనాలు ఇవ్వడం వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో ఆంధ్ర బ్యాంక్, పెద్ద పోస్ట్ ఆఫీస్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్బిఐ , వార్డ్ సచివాలయాలు , పలు బ్యాంకులు ఇక్కడే ఉండడం వలన పనుల నిమిత్తం వచ్చేవారు ఇష్టారాజ్యంగా రోడ్లపై గంటల తరబడి వాహనాలు నిలిపి వేయడం వలన సామాన్య ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. అసలు ఇక్కడ నిర్మించిన నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల నుంచి కమర్షియల్ అనుమతులా ? రెసిడెన్సి అనుమతులు ఉన్నాయా?కమర్షియల్ అనుమతులు అయితే పార్కింగ్ స్థలాలు ఎక్కడ? పార్కింగ్ స్థలాలు లేకుండా కట్టడాలు నిర్మిస్తుంటే పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఎందుకు పట్టించుకో లేదు?

## బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన అవసరం




### - ఎస్ఐ బ్రహ్మ నాయుడు

అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 06): మండలం లోని కలుజువ్వలపాడు గ్రామంలోని కస్తూరిబా పాఠశాల లో బాలికలకు ఎస్ ఐ బ్రాహ్మనాయుడు బుధవారం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎస్ ఐ బ్రహ్మనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో చక్కటి లక్ష్యాలను ఎన్నుకుని సరైన మార్గంలో శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పోక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన పరచడానికి పోక్సో పై చైతన్యం పేరుతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని ఉపయోగించడంలో చాలా జాగ్రత్తలు తీసుకొని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధురి, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

## అక్రమణ దారులకు అధికారుల హెచ్చరిక



అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 06): గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని కొంతమంది మున్సిపల్ డ్రైనేజీ కాలువలు ఆక్రమించుకొని బంకులు, రేకులు నిర్మించు కున్నారు. కాలువలు పూడిక తీసివేతకు పాదచార్లకు కూడా ఇబ్బంది కలుగుతుంది. దీనివలన వర్షాకాల సమయంలో ప్రజలు కూడా అవస్థలు పడుతున్నారు. ప్రజా అవసరాలను దృష్టి పెట్టుకొని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు మున్సిపల్ డ్రైనేజీలకు హద్దులుగా రెడ్ మార్క్ వేశారు. ఎవరైనా రెడ్ మార్క్ దాటి ఆక్రమణ నిర్మించరాదని హెచ్చరికలు జారీ చేశారు.

## ఆలయ గోపుర నిర్మాణాల గురించి చర్చించిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 06): మార్కాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం గోపురం నిర్మాణాల గురించి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బుధవారం ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారు శ్రీనివాసరెడ్డి తో,గోపుర నిర్మాణాల కాంట్రాక్టర్ల తో చర్చించారు.గోపుర నిర్మాణాల పని ఎంత వరకు పూర్తి అయ్యిందీ. ఇంకా ఏఏ పనులు ఆగిపోయాయి తదితర అంశాలపై చర్చించారు. కాంట్రాక్టర్లకు బకాయిలు ఎంత వరకు ఉన్నాయి అని విచారించారు. పెండింగ్ బిల్లులు తీసుకుని, పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ చర్చల్లో ఆలంపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన వీఆర్వో



(అగ్ని ప్రతినిధి, గుంటూరు)ఏసీబీ వలకు ఓ అవినీతి చేప చిక్కింది. మహిళా రైతు నుండి రెండు లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు గుంటూరు జిల్లాలోని అంకిరెడ్డి పాలెం వీఆర్వో షేక్ హసీనా బేగం పట్టుబడింది. చెరుకూరి ప్రమీలా రాణి అనే మహిళ రైతు నుండి పాస్ పుస్తకాల పేరు మార్పు కోసం రూ.2 .50 లక్షల డిమాండ్ చేశారు. తన భర్త చనిపోవడంతో 1.25 ఎకరాల భూమిని తన పేరిట మార్చాలని ప్రమీల కోరింది. ప్రమీల వద్ద రెండులక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. గతంలో వీఆర్ఓ హసీనా బేగంపై మంగళగిరి ప్రాంతంలో భూ వివాదాలు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం గుంటూరు మండలం వెంగళాయపాలెం 1,2 సచివాలయాల ఇన్చార్జిగా హసీనా వ్యవహరిస్తున్నారు.


## మద్యం అమ్ముతున్న ఇరువురి అరెస్టు



అగ్ని న్యూస్,బేస్తవారిపేట (నవంబర్ 06) : బేస్తవారిపేట ఆర్కే జంక్షన్ వద్ద మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను బుధవారం ఎస్ఐ రవీంద్రారెడ్డి అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి 23 క్వార్టర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. మద్యం విక్రయిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేశామని చెప్పారు. బెల్ట్ షాపులు నిర్వహించడం, మద్యం విక్రయించడం వంటివి చట్టరీత్యా నేరమని ఎస్సై రవీంద్రారెడ్డి ప్రజలను హెచ్చరించారు.



# ఇంటింటి సర్వేకు సర్వం సిద్ధం



(అగ్ని ప్రతినిధి, అమరావతి)

సమగ్ర కుటుంబ సర్వేకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రారంభం కానున్న సర్వేలో ప్రతి కుటుంబం వివరాలను సేకరించనున్నారు.సర్వే కోసం1,979 మంది ఎన్యుమరేటర్లు, 180 మంది సూపర్‌వైజర్లను నియమించారు.ఒక్కో ఎన్యుమరేటర్ 150 నుంచి 175 ఇళ్లను సర్వే చేయాల్సి ఉంటుంది. సూపర్‌వైజర్లుసైతం దాదాపు 10 శాతం కుటుంబాలను ర్యాండమ్‌గా తనఖీ చేసి.. సర్వే సవ్యంగా జరిగిందీ లేనిదీ పరిశీలిస్తారు. తమ పరిధిలోని ఎన్యుమరేటర్లకు అవసరమైన సూచనలివ్వడంతో పాటు ఎక్కడైనా ఏమైనా ఇబ్బందులు ఎదురైతే పరిష్కరిస్తారు.

## 56 అంశాలు..75 ప్రశ్నలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో 56 అంశాలతో పాటు 19 అనుబంధ ప్రశ్నలతో కలిపి మొత్తం 75 ప్రశ్నలతో సమాచారం సేకరించనున్నారు.సర్వే నిమిత్తం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను ఎన్యుమరేటర్లుగా నియమించడంతో విద్యార్థులకు ఉదయం పూట మాత్రమే తరగతులు కొనసాగనున్నాయి. మధ్యాహ్నభోజనం అనంతరం టీచర్లు సర్వేలో పాల్గొంటారు.ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు యథావిధిగా నడుస్తాయి.జిల్లాలో 580 ప్రాథమిక పాఠశాలలు ఉండగా..1,117 మంది ఎస్జీటీ ఉపాధ్యాయులతో పాటు, హెచ్‌ఎంలు, సీఆర్పీలు, సమగ్రశిక్ష సిబ్బంది, ఇతర ఉద్యోగులు 355 మంది పనిచేస్తున్నారు. వీరిని గణకులుగా నియమించి సర్వేలో పాల్గొనాలనిడీఈఓ గోవిందరాజులు పేర్కొన్నారు.

## గతంలో మాదిరిగా...

సర్వేలో భాగంగా జిల్లావ్యాప్తంగా దాదాపు 10 లక్షల మందికి పైగా ప్రజల వివరాలను సేకరించనున్నారు. 2014లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో 2,20,673 నివాసాలు 9,21,623 జనాభా ఉన్నట్లు లెక్క తేలింది. ప్రస్తుతం దాదాపు 2.5 లక్షల నివాసాలకు చేరి ఉంటాయని అంచనా. అందుకు అనుగుణంగా ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేశారు. అవసరం మేరకు అదనపు ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్ల సేవలను వినియోగించుకుంటారు. రంగంలోకి 1,979 మంది ఎన్యుమరేటర్లు

## సర్వేలో ఎన్నో వివరాలు..

సర్వేలో భాగంగా కుటుంబ యజమానితో పటు సభ్యులందరి వివరాలు.. యజమానితో వారికున్న సంబంధం.. సభ్యులందరి విద్యార్హతలు, ఉద్యోగం లేదా ఉపాధి వివరాలు, మాతృభాష, ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఏమైనా సంక్షేమ ఫలాల పొందారా.. అద్దె ఇల్లా..సొంతిల్లా.. ఉంటున్న ఇంటికి ఉచిత విద్యుత్ సదుపాయం పొందుతున్నారా? వంటి వివరాలు సైతం సేకరించనున్నారు. ఇక స్థిరాస్థిలో భాగంగా భూములు, ఇల్లు వంటి వివరాలతో పాటు చరాస్థి వివరాల్లో భాగంగా ద్విచక్ర వాహనాలతో పాటు కంప్యూటర్లువాడుతుంటే ఆ వివరాలను సైతం సేకరిస్తారు.



# నేడు ఆక్రమణల తొలగింపు కు శ్రీకారం

## - పోలీసుల సహకారంతో మునిసిపల్ అధికారుల పక్కా స్కెచ్




అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 06): మార్కాపురం పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తొలి అడుగు పడనుంది. గురువారం పట్టణం లోని ప్రధాన రహదారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు మున్సిపల్ అధికారులు రంగం సిద్ధం చేసుకున్నారు. మార్కాపురం పోలీసుల సహకారంతో, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలపై అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించేందుకు పక్కా ప్రణాళికతో మునిసిపల్ అధికారులు సిద్ధమయ్యారు. మార్కాపురం ఆర్టీసీ డిపో నుండి ఆర్టీసీ బస్టాండు వరకు,అదే విధంగా కంభం రోడ్డు తదితర ప్రాంతాల్లో రోడ్డు పైకి వచ్చిన బంకులను, అక్రమ కట్టడాలను తొలగించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గతంలో ఆక్రమణలు గుర్తించిన అధికారులు ఆక్రమణలకు పాల్పడిన వారికి నోటీసులు కూడా ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆక్రమణలు తొలగించేందుకు అధికారులు అన్ని విధాలుగా సిద్ధమైనట్లు తెలుస్తోంది. అధికారుల నిర్ణయంతో ఆక్రమణలకు పాల్పడిన వ్యాపారస్తుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని సమాచారం.

## యువత ఉద్యోగాలు అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



అగ్ని న్యూస్, ఒంగోలు( నవంబర్ 06):ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో యువతకు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు.ఒంగోలు లోని ఏ వన్ ఫంక్షన్ హాల్ నందు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కు నిరుద్యోగులు వేలాది మంది తరలి వచ్చారు.షార్ప్ ఇండియా వారి సహకారంతో సుమారుగా 38 కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కంపెనీ లకు 3650 మంది రిజిస్ట్రేషన్ చేసుకొని, ఇంటర్వ్యూ లకు హాజరయ్యారు.అందులో 1262 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారందరకీ ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ చేతుల మీదగా ఆఫర్ లెటర్ అందచేశారు.ఈ కార్యక్రమంలో దామచర్ల జనార్ధన్ తో పాటు అనిషా లక్ష్మి, కంపెనీ ప్రతినిధులు, షార్ప్ ఇండియా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



RK అగ్నిన్యూస్ The Power Of Truth

07 గురువారం , నవంబర్ 2024

# స్వయం సహాయక సంఘాలు మహిళా సాధికారత కోసం కృషి చేయాలి





అగ్ని న్యూస్, ఒంగోలు(నవంబర్ 06): స్వయం సహాయ సంఘాలు మహిళా సాధికారత కోసం ఇతోధికంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు.బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో జరిగిన స్వయం సహాయక సంఘాల ప్రొఫైలింగ్ యాప్ నిర్వహణ పై నిర్వహించిన జిల్లా స్థాయి వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ, మహిళా సాధికారతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను స్వయం సహాయక సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదగడంతో పాటు మహిళా సాధికారతకు కృషి చేయాలన్నారు. ప్రతి బాలిక ఖచ్చితంగా చదువుకునేలా స్వయం సహాయక సంఘాల సభ్యులు కృషి చేయడంతో పాటు సామాజిక మార్పుకు కృషి చేయాలన్నారు.

జిల్లాలో బంగారు బాల్యం కార్యక్రమం ద్వారా 0 నుండి 18 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు ముఖ్యంగా బాలికలపై దృష్టి సారిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుచున్నవని, బాల్య వివాహాలను అరికట్టుటకు క్యాంపెయిన్ చేయబోతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి స్వయం సహాయక సంఘాల సభ్యులు భాగస్వాములు కావాల్సిన అవసరం వుందన్నారు స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక కొత్త యాప్ ను తీసుకొని రావడం జరుగుచున్నదని, ఈ యాప్ లో స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక పరమైన, సామాజిక పరమైన సమగ్ర డేటా ను నమోదు చేయడం జరుగుతుందని, ఈ యాప్ నిర్వహణ పై ఈ రోజు ఇస్తున్న శిక్షణా కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి స్వయం సహాయక సంఘం సభ్యులు క్షుణ్ణంగా అర్ధం చేసుకొని సమగ్ర డేటా నమోదుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ యాప్ జనవరి మాసానికి అందుబాటులో రానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి రవి కుమార్, ఏ.ఓ వినీల్, టెక్నికల్ సిబ్బంది ఫణి కుమారి, సంతోష్ కుమార్, జయకుమార్, కల్పన,స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)